# అనుబంధప్పు పాఠాలు

# నేటి ఆరాధనా అలవాట్లకు అధికారం

మనం ఏమి చేయాలో దేవుడు బయలుపరచినందున ఆరాధనలో ఏది అంగీకారమో మనం ఎరుగగలం. ఒక ఆచరణ తప్పో ఒప్పో తీర్మానించడానికి బైబిలు సూత్రాల ననుసరించిన నాలుగు ప్రశ్నలు ఉదహరించడంలో సహాయపడతాయి.

1. *యేసు దాన్ని ఆజ్ఞాపించారా?* ఆయనకు యివ్వబడిన అధికారాన్ని ఆధారం చేసికొని, ఆయన తమకు "ఆజ్ఞాపించినవాటన్నిటిని" గైకొనునట్లు తన శిష్యులకు బోధించుడని అపొస్తలులకు ఆయన ఆదేశించారు (మత్తయి 28:18, 20). క్రీస్తువారి ఆజ్ఞలు మన యిష్టానికి సంబంధించినవి కావు. ఆయన ఆజ్ఞలన్నిటికి మనం లోబడవలసిందే. తక్కువగా మనం పాటించితే, ఆయన ఆజ్ఞాపించినవాటిలో కొన్నింటిని మనం తీసివేస్తాం; మనం ఎక్కువగా చేస్తే, మనిషి కల్పనను మనం పాటిస్తామే కాని యేసువారిది కాదు. "సర్వ సత్యం" అంటే, యేసువారి ఉపదేశమంతా బయలుపరచబడింది (యోహాను 14:26; 16:13). ఈ సత్యానికి ఎక్కువ చేర్చేవారు సమస్తం బయలుపరచ బడిందన్న వాస్తవాన్ని కాదంటారు.

అపొస్తలులును, పెద్దలైన సహోదరులును అన్యజనులకు ఉత్తరాన్ని పంపుతూ, సున్నతి విషయంలో గాని, మోషే ధర్మశాస్త్రముననుసరించడంలో గాని "ఏ విధమైన (అధికారం) ఉపదేశము నియ్యలేదని" తెలిపారు (అపొస్తలుల కార్యములు 15:24). క్రైస్తవులైన అన్యజనులు కొన్ని ఆచారాలను పాటించాలనే ఆదేశాన్ని పొందలేదు గనుక వారు వాటిని పాటించరాదు. "ఆజ్ఞాపించనిదాన్ని" చేసినందుకు నాదాబు, అబీహులు చంపబడ్డారు (లేవీయకాండము 10:1బి). పాత నిబంధనలోని దేవుని ప్రజల పట్ల ఆయన వైఖరి మనకు ఉదాహరణలై ఉన్నాయి (1 కొరింథీయులకు 10:11; రోమా 15:4).

2. *యేసు దాన్ని నిషేధించారా?* యేసు నిషేధించినది లేక శిక్షించునది మనమేదైనా చేసినట్టయితే, మనం ఆయన అధికారాన్ని ధిక్కరించినవారమౌతాం. ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 15:29లోని హెచ్చరికను ఆలోచించు. ఏది యెలాగున్నా, మనం మానుకోవలసిన ప్రతిదాన్ని యేసువారు ప్రత్యేకించి నిషేధించలేదు.

3. *యేసు ఏరి తీసికొన్నారా?* ప్రత్యేకమైన పరిధిలో యేసువారు ఏదేని ఏరి తీసికొన్నట్టయితే, ఆ పరిధిలో మనం ఏరి తీసికొన్నదానికి బద్ధులమైయుంటాం. ఆయన ఏరి తీసికొన్నది అధికారపూర్వకమైనదియు, పరిమితి చేయబడినదియునై ఉంటుంది. ఇది నిజం కాకపోయినట్టయితే, ఆయన ఏరి తీసికొన్నదానికి విలువ ఉండదు; మనం ఏరి తీసికొన్నవి ఎంతో ఆయనవి కూడ అంతే అయ్యుంటాయి. ఏది చేయాలో ఆయన చెప్పిన మీదట ఆయా ఆచరణల విషయంలో "మీరు చేయకూడదు" అనే ఆజ్ఞ అవసర

ముండదు. ఏరి తీసికొనడం జరిగిందనే వాస్తవం తక్కిన ప్రతిదానికి మినహాయింపు యిచ్చినదై ఉంటుంది, లేకుంటే, యేసు తన కోర్కెలను తెలియజేయవలసిన అవసరం ఉండదు. ఆయన ఏరి తీసికొన్నవాటిని మనం గౌరవించాలి, దానితో ఏమియు కలుపకూడదు.

4. *యేసువారు ఏమియు ఏరి కోరుకోలేదా?* ఫలాని పరిధిలో ఆయన ఏమియు ఏరి కోరుకొనకపోయినట్టయితే, మనం మన స్వేచ్ఛను వెంబడించి మన సొంత యిష్టాన్ని జరిగించుకోవచ్చు.

ఈ సూత్రాలను ప్రభురాత్రి భోజనానికి వర్తింపజేయడంవలన ఈ క్రింది సంగతులను గ్రహించవచ్చు: (1) యేసు ఆజ్ఞాపించినదేమి? రొట్టెను ద్రాక్షారసమును ఉపయోగించునట్టు ఆయన ఆజ్ఞాపించారు (మత్తయి 26:26-28; 1 కొరింథీయులకు 11:23-25). (2) ప్రభువైన యేసు నిషేధాలను ఏవైనా విధించారా? ప్రభురాత్రి భోజనానికి సంబంధించి ఆయన మనకేమియు యివ్వలేదు; కాని ప్రభురాత్రి భోజనానికి మనం వాంఛించే దేనినీ కలిపే స్వాతంత్ర్యం యిది మనకు యివ్వదు. (3) యేసు ఏదైనా ఏరి కోరుకున్నారా? ఆయన రొట్టెను, ద్రాక్షారసమును కోరుకున్నారు (మత్తయి 26:26-28). మనం ఆయన కోరికకు బద్ధులమై పరిమితి చేయబడినవారమై ఉన్నాం. మనం బంగాళాదుంపలు పాలువంటి మరి ఏ యితరమైన భోజనాన్ని కాని పానాన్ని కాని ఉపయోగించినట్టయితే, క్రీస్తువారి అధికారం లేకుండ మనం మన సొంత అధికారంతో వ్యవహరించినవారమౌతాం. (4) ఏరి యేసు దేనిని కోరని పరిధులున్నాయా? దేనిలో మనం ద్రాక్షారసం త్రాగాలో ఆ పాత్రను ఆయన నిర్దేశించి చెప్పలేదు - అంటే అది గాజుదా, కర్రదా, లోహపుదా, కాగితముదా, లేక కుండదా - సూచించలేదు. ఈ విషయంలో ఆయన ఏ విధమైన కోర్కెను వ్యక్తపరచలేదనేది వాస్తవం, ఏ పాత్ర మనకు ఉత్తమమైనదిగా ఉంటుందో దాన్ని ఉపయోగించుకునే స్వాతంత్ర్యాన్ని మనకిస్తుంది. కొయ్య పాత్ర ఉండాలని కోరుకొనియుంటే, వేరొకటి ఉపయోగించడం ఆయన అధికారాన్ని ధిక్కరించినట్టౌతుంది.

యేసు ఏదైనా ఏరి కోరుకొనియుంటే, ఏమి చేయాలో చెప్పబడనవసరం ఉండదు. ఆయన కోరుకున్నదే ఏకైక అధికారమైయుంటుంది; ఆయన కోరుకున్నదే మనం చేయ బద్ధులమైయుంటాం. ఈ సూత్రాన్ని మనం అనుదినం అనుసరిస్తాం. ఉదాహరణకు, హోటల్లో మనం తినేదాన్ని ఆర్డర్ యిచ్చినప్పుడు, మనకు ఏమి కావాలో చెప్తుతాం. మనం కోరిన భోజనానికి మాత్రమే అధికారమియ్యబడింది; యింకేదియు మన ముందుకు తేకూడదు. ఈ సూత్రం వర్తించకపోయినట్టయితే, మనం కోరుకున్నదేదో పొందడానికి, వండిన పదార్థాల పట్టీలో ఉన్న తక్కిన ప్రతిదీ అక్కర లేదని చెప్పవలసి వస్తుంది. మనం కోరకపోయినా, మనం సూచించడంలో తప్పిపోయిన ప్రతి పదార్థాన్ని మనం అంగీకరించ వలసియుంటుంది. ప్లేట్లు, గరిటలు, లేక యితర వస్తువుల విషయంలో మనం ఏరి కోరుకోనట్టయితే, వారు ఏది కోరుకున్నా దాన్ని చేయడానికి హోటల్‌వారికి స్వాతంత్ర్యం ఉంటుంది. ఒకసారి ఆర్డర్ యిచ్చిన తరువాత, సర్వ్ చేసేవారికి ఏమి సరఫరా చేయాలనే దానిమీద - దేనిని కలపడానికి గాని, తీసివేయడానికి గాని, మార్చడానికి గాని స్వతంత్రముండదు.

# అనధికృత ఆచరణల సంగతి ఏమి?

క్రైస్తవులు కొన్ని ఆచరణలకు అధికారం పొందలేదు. నాట్యము ఆరాధనా రూపంగా ప్రభువైన యేసునుండి వచ్చింది కాదు. ధర్మశాస్త్రం యివ్వబడక ముందు మిర్యాము స్త్రీలును నాట్యమాడారు (నిర్గమకాండము 15:20). దావీదు నాట్యమాడాడు (2 సమూయేలు 6:14–16), మరియు అతడు కీర్తనలు 149:3 మరియు 150:4ల్లో నాట్యాన్ని ప్రస్తావించాడు. ఏదియెలాగున్నా, క్రొత్త నిబంధనలో దేవుని ఆరాధనయందు ఏ స్థానిక సంఘం గాని లేదా వ్యక్తి గాని నాట్యమాడినట్టు బైబిలు ఉదాహరణ యివ్వబడ లేదు.

నాట్యమాడినట్టు బైబిల్లో ప్రస్తావింపబడిన సందర్భాలు మతపరమైన స్వభావంతో ఉన్నవి కాకపోవచ్చు (న్యాయాధిపతులు 11:34; 1 సమూయేలు 18:6; మత్తయి 11:17; 14:6; లూకా 15:25). ఇతర సందర్భాల్లో అది విగ్రహ సంబంధమైన ఆరాధనలో జరిగింది (నిర్గమకాండము 32:19; ఒకవేళ న్యాయాధిపతులు 21:21–23; 1 సమూయేలు 30:16 కూడా కావచ్చు). నాట్యమాడడం క్రైస్తవులకు ఆరాధనా రూపమై ఉండాలని క్రొత్త నిబంధన ఆజ్ఞాపించలేదు సరిగదా అలాగని అది సూచించనూ లేదు. ఆరాధనలో నాట్యమాడేవారు యేసుయొక్కయు, ఆయన అపొస్తలుల యొక్కయు లేదా ఆయన ప్రవక్తల యొక్కయు బోధమీద ఆధారపడి అలా చేయలేరు.

ఆరాధన మనస్సుతో గాని, దేహంతో గాని జరిగేది కాదు. ఆరాధకునివైపు దృష్టిని ఆకర్షించే బాహ్యమైన ప్రదర్శనలను యేసు సమ్మతించలేదు. “మనుష్యులకు కనబడవలెనని వారియెదుట మీ నీతి కార్యములు చేయకుండ జాగ్రత్తపడుడి” అని ఆయన బోధించారు (మత్తయి 6:1, 2). మనం ప్రార్థిస్తున్నామని గాని యితరులకు కనపడేలా భౌతిక ప్రదర్శనను మనం చేయకూడదు (మత్తయి 6:5, 6, 16–18). మన భక్తి కార్యాలు, బహిరంగపు ప్రదర్శనలు లేక ఆరాధకులుగా మనవైపు ప్రత్యేకమైన దృష్టిని ఆకర్షించే ఆడంబరపు ప్రదర్శన లేకుండాలి.

ఆరాధన ఆచరణల పరిశీలనలో మరొక ఆలోచన ఏమంటే – మన ఆరాధన ప్రాతినిధ్యంగా చేయబడేది కాదు. వ్యక్తిగతంగా ఆరాధనలో ప్రవేశించడం ప్రతి క్రైస్తవుని బాధ్యతయై ఉంటుంది. ఇతరుల పెదవులలోనుండి ఆరాధనను ఆలకించడం ఆరాధించినట్టు కాదు. మనం వేడుక చూచేవారం కాదు, కాని పాల్గొనేవారమైయుండాలి; దేవుడు శ్రోతయైయుంటాడు. ఒకే వ్యక్తి పాట పాడడం మరియు సంఘ కూడికలో గాయక బృందం యొక్క నైపుణ్యం ప్రదర్శింపబడవచ్చు, శ్రోతలను వారు ఆనంద భరితులను చేయవచ్చు. ఏదియెలాగున్నా, ఒకే వ్యక్తి పాట పాడడానికి గాని, గాయక

బృందం పాడడానికి గాని క్రొత్త నిబంధనలో ఏ ఆజ్ఞ లేదు, ఏ ఉదాహరణయు లేదు. ఇతరులు ఆరాధిస్తుండగా, క్రైస్తవులు కూర్చుండి ఆలకించడం ఆయన వాంఛించి ఉండినట్టయితే, దేవుడు ఒక ఆజ్ఞగాని లేక ఒక మాదిరిని గాని యిచ్చియుండేవాడే.

కొరింథులో ఒకే ఒక వ్యక్తి పాట పాడడం ఉందని నిరూపించడానికి ("మీరు కూడి వచ్చుచుండగా ఒకడు ఒక కీర్తన పాడవలెనని యున్నాడు") 1 కొరింథీయులకు 14:26బి లోని పౌలు ప్రతిపాదనమీద కొందరు ఆధారపడతారు. వారు ఏమి చేస్తున్నారో దానికి పౌలు వారిని మెచ్చుకొనడం లేదు, కాని వారిది దోషమని చెప్పుతున్నట్టున్నాడు. పౌలు వారిని ఒకవేళ తప్పుపట్టకపోయినా, ఒకే వ్యక్తి పాడే పాటలు పాడబడుతున్నట్టు ఈ ప్రతిపాదన రుజువు చేయదు. ప్రతి వ్యక్తి స్థానిక సంఘంలో పాడబోయే పాటలను సలహా యిస్తున్నారని లేక కీర్తన ఆరంభించ జూస్తున్నాడని యిక్కడ పౌలు భావమై యుండవచ్చు. కీర్తన పాడినా, కంఠస్థం చెప్పబడినా లేక చదువబడినా, ఒకే సమయంలో పలువురు సభ్యులు పాటను ఆరంభించ ప్రయత్నించడం క్షేమాభివృద్ధికరంగా ఉండడానికి బదులు తికమకగా ఉండవచ్చు.

"సమాజము మధ్య నీ కీర్తిని గానము చేతును" అనే దావీదు మాట (హెబ్రీయులకు 2:12; కీర్తన 22:22నుండి కోట్ చేయబడింది), కొందరు బలపరచినట్టు, ఒకే వ్యక్తి పాడే పాటను గుప్తం చేయదు. "సమాజము మధ్య" తాను పాడతానని అతడన్నాడు. స్థానిక సంఘపు పాటల కార్యక్రమంలో ప్రతి వ్యక్తియు సమాజం మధ్యనే గానం చేస్తుంటాడు. ఈ వచనం స్థానిక సంఘపు పాటలను గూర్చియేగాని, ఒకే వ్యక్తి పాటలు పాడడమో, లేక బృందగానమో అనేవాటిని తెలుపదు.

పరిశుద్ధాత్మ వారికి "సమస్తమును బోధించి" (యోహాను 14:26), వారిని "సర్వ సత్యములోనికి నడిపించునని" (యోహాను 16:13) యేసు తన అపొస్తలులకు అభయమిచ్చారు. క్రీస్తు యొక్క గాని, ఆయన అపొస్తలుల యొక్కగాని బోధలో చేర్చబడని ఆచారాలను ఆరాధనలో ప్రవేశపెట్టడం మనం తెలిసికొనవలసిన ప్రతిదీ అపొస్తలులు బోధింపబడవలసిన సర్వసత్యం పరిశుద్ధాత్మ అపొస్తలులకు యివ్వబడలేదనే (అర్థం). వారి రచనల్లో అపొస్తలులకు బయలుపరచబడిన సర్వసత్యం కన్పిస్తుంది (1 కొరింథీ యులకు 14:37; 1 యోహాను 4:6).

# ఆరాధనలో స్త్రీలు

అన్య లోకంలోనికి క్రైస్తవ్యం వ్యాపించగా, అన్య ఆచారాలను వెంబడించకుండ క్రైస్తవులు తమ్మును కాపాడుకొనవలసియుంది. సమాజ ఆచారాలు అలవాట్లు తప్పించుకొనడం దేవుని ఆరాధకులకు ఎల్లవేళల కష్టంగా ఉంటుంది. వారు ఎక్కడ జీవిస్తున్నారో ఆ స్త్రీల నాగరికతను క్రైస్తవ స్త్రీలు అనుసరించుదని చెప్పడానికి బదులు, నాగరికతకు భిన్నమైన ఆదేశాలను పౌలు వారికిచ్చాడు. క్రైస్తవ (సమాజ) కూడికల్లో స్త్రీలు మాట్లాడకూడదనియు, క్రైస్తవ సమాజంలో వారు నాయకులుగా పని చేయకూడదనియు పౌలు వ్రాశాడు (1 కొరింథీయులకు 14:34, 35; 1 తిమోతి 2:13, 14). అతడు దీనిని నాగరికత మీద ఆధారం చేయలేదు, కాని క్రీస్తు ఆజ్ఞల మీదనే ఆధారం చేసి (1 కొరింథీయులకు 14:37), స్త్రీలు అణకువ కలిగియుండాలి, తమ భర్తలకు లోబడియుండాలని చెప్పాడు (ఎఫెసీయులకు 5:23, 24; కొలొస్సయులకు 3:18; 1 పేతురు 3:1–6).

క్రొత్త నిబంధనలో యిది దాఖలు చేయబడుతున్న కాలంలో, అన్య సమాజంలో, స్త్రీలు ప్రాధాన్యతను పొందుతున్నారు. వారు తమ సమాజాల్లోను, విగ్రహ సంబంధమైన వారి ఆరాధనల్లోను నాయకులైయున్నారు.

> బహిరంగమైన పదవులు ... స్త్రీలు చేపట్టి పురుషులవలెనే వారి బహిరంగ బాధ్యతలు సాధనము చేయ ఎదురు చూడబడినట్టు సూచించ నిజమైన రుజువు ఉంది. పలు రకాల అధికారపూర్వకమైన శిలాశాసనముల రికార్డుల్లోను – ఘనపరచడంలోను – వారి బహిరంగ సేవ దాతృత్వంలోను స్త్రీల పేర్లు విస్తృతంగా దాఖలు చేయబడ్డాయి. వారు దేవాలయ సేవలను నిర్వహించారు, క్రీడలకు, ఊరేగింపులకు మరియు బలులకు బాధ్యత వహించారు.[1]

Valerie Abrahamsen వ్యాఖ్యానం ఏకీభవిస్తుంది:

> డయానా, ఇసీస్, లివియా, డినోయ్‌సస్ మరియు లిబెర్ మరియు లిబెరియతో చేర్చి అత్యధికమైన అన్య మతాచార పద్ధతిలో స్త్రీలు యాజకరాండ్రగాను, యితర నాయకులుగాను సేవ చేశారు. పూజ సంబంధమైనవాటిలోను, పాటలు కూర్చడంలోను, వైదిక కర్మలలోను చురుకుగా పాల్గొన్నారు. దేవాలయాలను, మతాచారపు ఆర్థిక వ్యవస్థలోను పాలన చేశారు, పండుగలను, ఉత్సవాలను నిర్వహించారు, సంగీతాన్ని వాయించారు, ఎక్కువమంది ప్రజలను తాకునట్టి నాయకత్వపు నిర్ణయాలను చేశారు.[2]

ఇతర రచనలలో యింకను రుజువులు కన్పిస్తాయి. William Baird యిలా అన్నాడు,

> హెల్లేనీయుల యుగము స్త్రీల బంధకములనుండి విముక్తి పొందిన కాలమైయుంది కాని, వ్యతిరేకత ఉన్నప్పటికిని, పౌలు రోజుల్లో స్త్రీలకు తిరగడానికి చెప్పుకోదగినంత

> స్వాతంత్ర్యం ఉంది, వివాహము విడాకుల హక్కులున్నాయి, మరియు కొన్ని చోట్లను, కొన్ని మతాచార పద్ధతుల్లో బహిరంగమైన మతపరమైన పదవులు వారు కలిగియున్నారు. ... గ్రీకు స్త్రీలు ముసుకును విడిచిపెట్టారు మరియు లెక్కలేనన్ని ఫక్కీల్లో నాజూకు టోపీలను ప్రయోగం చేస్తున్నారు.[3]

అన్య నాగరికతల్లో స్త్రీలు ప్రముఖ పదవుల్లో ఉన్న వాస్తవాన్ని అపొస్తలుల కార్య గ్రంథం సాక్ష్యమిస్తుంది. పిసిదియలోని అంతియొకయలో పౌలు, బర్నబాలను హింసించడంలో ప్రముఖ స్త్రీలు భాగస్థులైయున్నారు. "యూదులు భక్తి మర్యాదలు గల స్త్రీలను ఆ పట్టణపు ప్రముఖులను రేపి పౌలునకు బర్నబాకును హింస కలుగజేసి, వారిని తమ ప్రాంతములనుండి వెళ్లగొట్టిరి" (అపొస్తలుల కార్యములు 13:50). అపొస్తలుల కార్యములు 17:4లో థెస్సలొనీకయలోని "ప్రముఖులగు స్త్రీలు" ప్రస్తావించ బడ్డారు.

తన ప్రజల కొరకైన దేవుని ప్రమాణం సమాజంనుండి వారిని ఎల్లప్పుడు వేరు చేసింది. ఆయన ఇశ్రాయేలుకు యిలా చెప్పారు,

> మీరు నివసించిన ఐగుప్తు దేశాచారములచొప్పున మీరు చేయకూడదు; నేను మిమ్మును రప్పించుచున్న కనాను దేశాచారములచొప్పున మీరు చేయకూడదు; వారి కట్టడలను బట్టి నడువకూడదు. మీరు నా విధులను గైకొనవలెను; నా కట్టడలనుబట్టి నడుచుకొనుటకు వాటిని ఆచరింపవలెను; మీ దేవుడనగు నేను యెహోవాను (లేవీయకాండము 18:3, 4).

ఆయన క్రైస్తవులకు యిలా ఆదేశించాడు,

> మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి (రోమా 12:2).

లేఖనాలు అనుమతింపని పాత్రలను సమాజము స్త్రీలకు యిచ్చినా, క్రైస్తవ స్త్రీలు లోకం యొక్క ప్రభావాలను వెంటాడకూడదు. ఆచరణలో వ్యాపించి నాగరికత అలవాట్లు ఆయన ఆజ్ఞలకు భిన్నంగా ఉన్నప్పటికిని వారి గురి ప్రభువైన యేసు ఆజ్ఞలకు లోబడేదిగా ఉండాలి. "సమాజం ఏమి చేస్తుంది?" అని కాకుండ "క్రీస్తువారు ఏమి కోరుతున్నారు?" అనేది స్త్రీలు అడగాలి.

---

సూచనలు

[1]Ross Shepard Kraemer and Mary Rose D'Angelo, *Women and Christian Origins* (New York: Oxford University Press, 1999), 86. [2]Valerie A. Abrahamsen, *Women and Worship at Philippi*: D*iana/Artemis and Other Cults in the Early Christian Era* (Portland, Maine: Astarte Shell Press, 1995), 194. [3]William Baird, *The Corinthian Church - A Biblical Approach to Urban Culture* (Nashville: Abingdon Press, 1964), 121-22.

# ఎఫెసీయులకు 5:19, కొలొస్సయులకు 3:16లో పాటలు పాడటం సంఘ కూడిక ఆరాధన కొరకు ఆజ్ఞాపింపబడిందా?

కలిసి ఆరాధించడం కొరకు పాటలు పాడటం ఆజ్ఞాపింపబడిందా? పరిశుద్ధుల కూడికలలో పాటలు పాడడానికి ఏలాటి ఆదేశము యివ్వకుంటే అప్పుడు అది ఉపయోగింపబడకూడదు. దేవుడు సంగీతాన్ని ఆజ్ఞాపించి ఏలాటి సంగీతమో ఆయన కోరుకొనకుంటే మనం కోరుకునే ఏ రకమైన సంగీతమైన ఆరాధనలో చేర్చే స్వాతంత్ర్యము గలవారమైయుంటాం.

ఎఫెసీయులకు 5:19 మరియు కొలొస్సయులకు 3:16 యొక్క సెట్టింగ్ సమాజ కూడికారాధనకు సంబంధించింది కాదని కొందరంటారు. ఆ సెట్టింగ్ క్రైస్తవ కూడిక కానట్టయితే, "ఒకనికొకడు మాట్లాడుతూ," "ఉపదేశించుచూ, హెచ్చరించుతూ" అనే ఆదేశాలు ఎలా నెరవేర్చబడతాయి? ఇతరులు అక్కడ లేకుంటే వారితో మనం ఎలా మాట్లాడుతాం? ఉపదేశిస్తాం? బుద్ధి చెప్పుతాం? F. F. Bruce యిలా అన్నాడు,

> "క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనీయుడి" అని చెప్పడంలో పౌలు యొక్క అర్థమేమి: "మీలో" అంటే "నీయందు" అని (క్రైస్తవ వ్యక్తులుగా) లేక "నీ మధ్య" (క్రైస్తవ సమాజము) అని అర్థమా? ఈ రెండింటిలో ఏ ఒక్క దానిమీదను అతికింపబడటానికి అతడు లక్ష్యపెట్టకపోయి ఉండవచ్చు. ఈ రెండింటిలో ఒక్కటే అంగీకరింపబడవలసి వస్తే, సందర్భపు దృష్టిలో సామూహికపు అర్థమే మంచిదని ఎన్నుకొనవచ్చు. వారి కూడికలలో క్రైస్తవ సందేశాన్ని ప్రకటించడానికి క్రైస్తవ ఉపదేశాన్ని ప్రవేశపెట్టడానికి చాలినంత అవకాశం ఉండనిద్దాం.[1]

Edward Lohse కూడ ఈ వచనాలు క్రైస్తవ సమాజానికి వర్తిస్తాయని తలంచాడు. "అది పాడే పాటలలోని మాట యొక్క అర్థాన్ని దానికి మరియు ప్రసంగానికి ఆ సమాజము ప్రత్యుత్తరమిస్తుంది."[2] ఒకనికొకడు బోధించుచు బుద్ధిచెప్పుచు అనే పౌలు యొక్క ఆదేశము క్రైస్తవ కూడికకు యివ్వబడిన సందేశమైయుండాలి. ఈ ఆదేశాన్ని నెరవేర్చడానికి ఒక వ్యక్తికంటె ఎక్కువమంది హాజరైయుండాలి. ఆరాధించడానికి క్రైస్తవులు కూడినప్పుడు పాటలు పాడడం చేర్చబడవలసియుంది.

సూచనలు

[1]F. F. Bruce, *The Epistles of Paul to the Ephesians and to the Colossians,* The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 283. [2]Edward Lohse, *Colossians and Philemon,* trans, William R. Poehlmann and Robert J. Karris (Philadelphia: Fortress Press, 1971), 151.

# మనము చేయునదంతా ఆరాధనయేనా?

మనము చేయునదంతా ఆరాధనయేనా? *Proskuneo* అనే గ్రీకు పదం ("వైపు ముద్దాడు"), అనేది "ఆరాధనయని" తర్జుమా చేయబడింది. (ఇందులో) భయభక్తులతో కూడిన మర్యాద, ఆత్మ సమర్పణ దేవునియందు వ్యక్తపరచబడింది. క్రైస్తవులు దీనిని అన్నివేళల చేయరు. మరొక గ్రీకు పదం, *latreuo* ("సేవ")లో ఆరాధన చేర్చబడింది కాని ఆరాధనకు అది పరిమితి కాదు. క్రైస్తవులు దేవుని అన్నిటిలో సేవింప వెదకాలి.

*Proskuneo* అనే పద ప్రయోగం ఒక వ్యక్తి ఆరాధనా సమయాల్లోనికి ప్రవేశిస్తాడు కాని అన్నివేళలా అతడు ఆరాధన చేయడు అనే విషయాన్ని బయలుపరచుతోంది:

మత్తయి 2:2, 11 – జ్ఞానులు యేసును పూజింప వెళ్లిరి.
మత్తయి 2:8 – హేరోదు కూడ యేసును పూజింపగోరినట్టు చెప్పాడు.
మత్తయి 14:33 – యేసు సముద్రాన్ని నిమ్మళింపజేసినప్పుడు, ఆ నావలో ఉన్నవారు ఆయనకు మ్రొక్కిరి.
మత్తయి 18:26 – యేసు చెప్పిన ఉపమానంలోని దాసుడు తన యజమానునికి సాగిలపడి మ్రొక్కాడు.
మత్తయి 28:9, 17 – పునరుత్థానం తరువాత యేసు శిష్యులు ఆయనకు మ్రొక్కారు (లూకా 24:52 చూడు).
యోహాను 9:38 – యేసు బాగుచేసిన గుడ్డివాడు మ్రొక్కాడు.
యోహాను 12:20 – దేవుని ఆరాధించుటకు జనులు పండుగకు వెళ్లారు.
అపొస్తలుల కార్యములు 8:27 – ఐతియొపీయుడైన మంత్రి ఆరాధించడానికి యెరూషలేము వెళ్లాడు.
అపొస్తలుల కార్యములు 10:25 – కొర్నేలి పేతురు పాదముల మీద పడి నమస్కారం చేశాడు.
అపొస్తలుల కార్యములు 24:11 – ఆరాధించుటకు తాను యెరూషలేము వెళ్లినట్టు పౌలు చెప్పాడు.
1 కొరింథీయులకు 14:25 – సత్యముచే ఒప్పింపబడినవాడు సాగిలపడి దేవునికి నమస్కారము చేస్తాడు.

ప్రతిదీ ఆరాధన కాదని ఈ లేఖన భాగాలు తీర్మానంతో కూడిన రుజువునిస్తాయి, ఎందుకంటే ఆరాధించే నిర్ణీత కాలము ప్రత్యేకించి చెప్పబడింది. ప్రకటన 5:14 మరియు 7:11 అదే సత్యాన్ని సూచిస్తుంది: దేవుని ఆరాధన ఎడతెరపు లేనిది కాదు, కాని ఆయా సమయాల్లో ఆరంభమై, అంతమౌతుంది.

మనం ఎల్లప్పుడు ఆరాధించుట లేదనడానికి యితర ఉదాహరణలు (కూడా) చూడవచ్చు. ప్రత్యక్ష గుడార ద్వారమున మేఘ స్తంభాన్ని చూచినప్పుడు ఇశ్రాయేలీయులు

ఆరాధించారు (నిర్గమకాండము 33:10). వారు భూమి యొక్క తొలి ఫలములను తెచ్చినప్పుడు, వారు కూర్చుండి దేవుని ఆరాధించారు (ద్వితీయోపదేశకాండము 26:10). ఎల్కానా ఏటేట తన పట్టణాన్ని విడిచి షిలోహునందున్న యెహోవాను మ్రొక్క వెళ్లేవాడు (1 సమూయేలు 1:1, 3). హాజరైన అవిశ్వాసి ఒప్పింపబడినవాడై సాగిలపడి దేవుని ఆరాధించునట్లు ఆత్మ సంబంధమైన వరములు పొందిన పరిశుద్ధులు అర్థమయ్యే భాషలో ప్రవచించాలి (1 కొరింథీయులకు 14:24, 25).

మనుష్యుడు దేవుని ఆరాధించాలి *(proskuneo)* ఆయనను సేవించాలి *(latreuo)* కూడా (మత్తయి 4:10; లూకా 4:8). ఆరాధనతో పాటు, దేవునికి సేవ చేసే ప్రతి విషయము *latreuo*లో చేరియుంటుంది. ఇశ్రాయేలీయులు ఎడతెగక దివారాత్రులు దేవుని "సేవించుచుండేవారు" (అపొస్తలుల కార్యములు 26:7). అన్నా ఉపవాస ప్రార్థనలతో రేయింబగళ్లు "సేవ చేస్తుండేది" (లూకా 2:37). ఏదియెలాగున్నా, సేవ అంతా ఆరాధన కాదు. యూదుల ఆరాధన, క్రైస్తవ్యానికి ఛాయయైయుండి, ఉదాహరణగా "సేవ" *(latreuo)* చేయునదైయుంది (హెబ్రీయులకు 8:5). క్రైస్తవులను చంపేవాడు తాను దేవునికి "సేవ చేస్తున్నట్టు" *(latreia)* అనుకుంటాడని ప్రభువు తెలిపారు (యోహాను 16:2). పౌలు గురి దేవుని "సేవించాలని" (రోమా 1:9; 2 తిమోతి 1:3). ఆకలిగొన్నవారికి ఆహారమిచ్చుట ఒకవిధంగా దేవుని సేవించినట్టౌతుంది *(latreuo),* కాని ఆలాటి కార్యం దేవుని పూజించడం *(proskuneo)* కాదు.

లూకా 17:7–10లో, తన యజమానుని ఆజ్ఞకు లోబడిన బానిసను గూర్చి యేసు ఒక పాఠం నేర్పించారు. అతని పొలములో పని చేయుట, బల్లయొద్ద సేవ చేయుటలో ఆ బానిస తన యజమానుని ఆరాధించడం లేదు. సేవయే ఆరాధనయైతే, యితరులకు మనం సేవ చేయునప్పుడెల్లను మనం వారిని ఆరాధించువారమైయుంటాం. దేవునికి అంగీకారమైన మార్గాల్లో హృదయంతో దేవునితో సంభాషించడం ఆరాధనలో చేర్చబడుతుంది (హెబ్రీయులకు 13:15).

మనం చేసే ప్రతిదీ ఆరాధనలో చేర్చబడుతుందని మనం తీర్మానించినట్టయితే, మనం చేసే భూసంబంధమైన హీనమైన ప్రతి పనియు ఆరాధనలో చేర్చబడునదై ఉంటుంది. కృతజ్ఞత మరియు అభినందన కనుపరచాలనే ఉద్దేశంతో కేవలం ఒక మనిషికి వాటిని మనం చేసినా వీటిలో కొన్ని అమర్యాదగా భావించబడతాయి. వంట చేయడం, వృత్తి సంబంధమైన కార్యకలాపాలు, భర్త/భార్యల సంబంధాలు వ్యక్తిగతమైన ఆరోగ్యానికి సంబంధించిన శ్రద్ధలు దేవునికి సంతోషం కలిగించవచ్చును గాని అవి దేవునివైపు కనుపరచే *proskuneo* కాదు. *Latreuo*లా వాటి స్థానంలో అవి సరియైనవై ఉంటాయి కాని ఒంటరి భక్తి విశ్వాసాల్లో గాని, పరిశుద్ధుల ఆరాధనా కూడికలలో గాని ఉపయోగింప బడినట్టయితే తప్పైయుంటాయి. దేవుని ఆరాధించడం, ఆయనను సేవించడం అనేవాటి మధ్య వ్యత్యాసం చేయడం (భేదాన్ని తెలియజేయడం) ప్రాముఖ్యం: ఆరాధన *(proskuneo)* ఆత్మతోను, సత్యముతోనై ఉండాలి. మన దైనిక నడకలో మనం చేసే ప్రతిదీ, అది దేవునికి చేసే సేవయైనా, దేవుని ఆరాధించుటలో ఉపయోగించేది కాదు.